వ్యవసాయ చట్టాలపై రైతులకు అవగాహన ఉండాలి

- నకిరేకల్ సీనియర్ కోర్టు సివిల్ జడ్జి మంజుల

మాట్లాడుతున్న సీనియర్ కోర్టు సివిల్ జడ్జి మంజుల

కట్టంగూర్, డిసెంబర్ 21 : రైతులు వ్యవసాయ చట్టాలు, సంక్షేమ పథకాలపై అవగాహన కలిగి ఉండాలని నకిరేకల్ సీనియర్ కోర్టు సివిల్ జడ్జి మంజుల అన్నారు. శనివారం మండలంలోని అయిటిపాముల రైతు వేదికలో మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు పాటిస్తూ అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. భూములపై ఉన్న కోర్టు కేసులు లీగల్ సర్వీస్ ద్వారా ఉచితంగా పరిష్కరించుకోవచ్చన్నారు. రైతులు వ్యవసాయం కోసం అప్పులు తీసుకునే సమయంలో తెల్లకాగితపై సంతకాలు చేయవద్దని సూచించారు. పేదలను ఇచ్చిన ప్రభుత్వ భూముల అమ్మకం, రిజిస్ట్రేషన్‌తో పాటు పలు చట్టాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి షేక్ ఆరీఫ్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శంభయ్య, న్యాయవాదులు ప్రకాశ్, ఓంకార్, వ్యవసాయ అధికారి గిరిప్రసాద్, పంచాయతీ కార్యదర్శి అనిల్‌కుమార్, లీగల్ వలంటరీలు లతీఫ్, ఉపేందర్, గండమల్ల జయంత్ పాల్గొన్నారు.

కేజీబీవీలో డీఈఓ తనిఖీ

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న డీఈఓ

గుర్రంపోడు, డిసెంబర్ 21: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి బి.భిక్షపతి తనిఖీ చేశారు. వంట గది, స్టోర్‌రూమ్, భోజనశాలను పరిశీలించారు. విద్యార్థినుల పఠన సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎంఈఓ నోముల యాదగిరి, ప్రత్యేకాధికారి విజయశ్రీ ఉన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ అయిన శ్రీ కారంపూరి మదు తండ్రి వెంకటేశం, నివాసము: ఇ.నం.6-158/3 (నూ) 7-269, పెద్ద కాపర్తి గ్రామము, చిట్యాల మండలం, నల్లగొండ జిల్లా గారు, లోగా తేదీ 22-12-2001 నాడు అనగ పట్టాదారు అయిన శ్రీ పులిపాటి పరమేశ్వర్ తండ్రి రాములు, నివాసము: జైకేసారం గ్రామము, చౌటుప్పల మండలం గారి వద్ద, పెద్ద కాపర్తి గ్రామము, చిట్యాల మండలం, నల్లగొండ జిల్లాలో యుండబడిన భూమి సర్వే నంబరు 199 విస్తీర్ణము:0-18 గుంటలు, కొనుగోలు చేసి తన పేరిట సబ్-రిజిస్ట్రార్ కార్యాలయము, చౌటుప్పలలో సేల్ డీడ్ నం.2234/2001 ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొని తన స్వాధీనపరభవములో యున్నటువంటి దస్తావేజు యొక్క ఒరిజినల్ లింకు దాక్యుమెంటు శ్రీ మిర్యాల వెంకటపతి తండ్రి వెంకటేష్ గారు శ్రీ పులిపాటి పరమేశ్వర్ తండ్రి రాములు గారికి పైన తెలిపిన భూమిని విక్రయించి సేల్ డీడ్ నం.347/1996, తేదీ:30-01-1996, సబ్-రిజిస్ట్రార్ కార్యాలయము, చౌటుప్పలలో రిజిస్ట్రేషన్ చేసి యుండిరి. అట్టి దస్తావేజు యొక్క లింకు దాక్యుమెంటు శ్రీ మిర్యాల రామదాసు తండ్రి వెంకటేశం గారు శ్రీ మిర్యాల వెంకటపతి తండ్రి వెంకటేశం గారికి పైన తెలిపిన భూమిని గిఫ్ట్ సెటిల్మెంటు డీడ్ నం.78/1993, తేది:06-01-1993, సబ్-రిజిస్ట్రార్ కార్యాలయము, రామన్నపేటలో రిజిస్ట్రేషన్ చేసి యుండిరి. సదరు రెండు ఒరిజినల్ దస్తావేజులు అనగా సేల్ డీడ్ నం.347/1996, తేదీ:30-01-1996 మరియు గిఫ్ట్ సెటిల్మెంటు డీడ్ నం.78/1993, తేదీ 06-01-1993 గ్రామదవళాత్తు "చదవ పురుగులు" తిన్నాయని నా క్లయింటు తెలియజేయచున్నారు. మరియు సదరు అసలు లింకుదస్తావేజులు లోగడ ఎక్కడ కూడా తనవా పెట్టలేదను, కోర్టు కేసులలో పెట్టలేదని మరియు సదరు దస్తావేజులలో చూపబడిన షెడ్యూల్ దాఖలా భూమిని ఎవ్వరికిని విక్రయించలేదని తెలియచేయుచున్నారు. కావున సదరు లింకు దస్తావేజుల స్థానములో నఖలు దస్తావేజులు పెట్టి నా క్లయింటు భ్యాంకుల నుండి ఋణము పొందుటకు ప్రయత్నము చేయుచున్నారు.

కావున పైన తెలిపిన రెండు ఒరిజినల్ లింకు దస్తావేజుల విషయములో ఎవ్వరికేని అభ్యంతరాలు యున్న యెడల ఈ ప్రకటన చెలువడిన (07) రోజుల లోపల తగిన చట్టపరమైన దస్తావేజుల సాక్ష్యాధారాలతో ఈ క్రింది చిరునామా గారికి గాని లేక నా క్లయింటు అయిన శ్రీ కారంపూరి మధు గారిని గాని సంప్రదించగలరు. గడువు లోపల అభ్యంతరాలు రాని యెడల నా క్లయింటు అయిన శ్రీ కారంపూరి మధు గారు ఋణము తీసుకునే విషయములో ముందుకుసాగెదరు. గడువు తరువాత వచ్చిన అక్షేపణలు చెల్లనేరవు.

సం/- (బి.వేదవిద్) BA
న్యాయవాది
రామన్నపేట గ్రామము మరియు మండలము,
యాదాద్రి భువనగిరి జిల్లా
ఫోను:9441010065
స్థలము: రామన్నపేట
తేది:19-12-2024

ప్రకటన

నా క్లయింట్ అయిన భూపతి రాజు తండ్రి: కీ.శే.భద్రాద్రి, వయస్సు, 62 సం.లు, నివాసము, నల్లగొండ జిల్లా, షెడ్యూల్‌లో వివరముగా చూపిన ఇంటి దాని యొక్క యజమాని అయిన శ్రీ గావుజీ హనుమంత రావు తండ్రి కీ.శే.లక్ష్మీ నరసింహారావు, వయసు 74, వృత్తి Retd. Govt. Employee, H.No.6-1-463, శ్రీనివాస కాలనీ, రామగిరి నల్లగొండ టౌన్ & జిల్లా గారి నుండి ఖరీదు చేయుటకు నిర్ణయించుకుని వారినుండి విక్రయ అగ్రిమెంటు పొంది ఉన్నారు. సదరు గావుజీ హనుమంత రావు తండ్రి: కీ.శే.లక్ష్మీ నరసింహ రావు గారికి దాన దస్తావేజు నం.11146/2012, SRO-Nalgonda, ద్వారా సంక్రమించినది. షెడ్యూలు ఆస్తి వివరములు: నల్లగొండ మునిసిపల్ పరిధిలోని ఇంటి నం.6-1-463, విస్తీర్ణం 444.44 చదరపు గజాలు=371.59 చదరపు మీటర్లు శ్రీనివాస కాలనీ, రామగిరి, నల్లగొండ టౌన్&జిల్లా లోని నివాస గృహం హద్దులు: ఉత్తరం:30.00 వైడ్ రోడ్, దక్షిణం: ప్రకాష్‌రావు గారి ఇల్లు, తూర్పు: పిచ్చిరెడ్డి గారి ఇల్లు, పడమర: చందమామ టవర్స్,
కావున ఇట్టి విషయంపై ఎవ్వరికైనను ఎటువంటి అభ్యంతరములు ఉన్న (7) వారం రోజులలో తగిన ఆధారాలతో ఈ క్రింది తెలిపిన అడ్రస్‌లో సంప్రదించగలరు. పైన తెలిపిన గడువులోపు ఎవ్వరైనను ఎటువంటి అభ్యంతరములు తెలుపనిచో ఇట్టి విక్రయం జరుపుకోగలము.

సం/- నాంపల్లి చంద్రశేఖర్
న్యాయవాది & నోటరీ
ఇంటి నం.6-2-439/1, శ్రీనగర్ కాలనీ,
నల్లగొండ-508001, తెలంగాణ,
సెల్: 9440422393
నల్లగొండ
తేది:21-12-2024

ప్రకటన

నా క్లయింట్ అయిన భూపతి రాజు తండ్రి: కీ.శే.భద్రాద్రి, వయస్సు, 62 సం.లు, నివాసము, నల్లగొండ జిల్లా, షెడ్యూలలో వివరముగా చూపిన ఇంటి దాని యొక్క యజమాని అయిన 1.శ్రీమతి కంచర్ల లలిత భర్త కీ.శే.పిచ్చిరెడ్డి, వయస 82, వృత్తి, గృహిణి, 2. కంచర్ల విజయ భాస్కర్ రెడ్డి తండ్రి కీ.శే.పిచ్చిరెడ్డి, 3.జి.మంజుల తండ్రి కీ.శే.పిచ్చిరెడ్డి, 4.ఆర్.రాధిక తండ్రి కీ.శే.పిచ్చిరెడ్డి, అందరి నివాసం H.No.6-1-464, శ్రీనివాస నగర్ కాలనీ, నల్లగొండ టౌన్ & జిల్లా గారి నుండి ఖరీదు చేయుటకు నిర్ణయించుకుని వారి నుండి విక్రయ అగ్రిమెంటు పొంది ఉన్నారు. సదరు కంచర్ల పిచ్చిరెడ్డి తండ్రి సత్యనారాయణ రెడ్డి, గారికి విక్రయ దస్తావేజు నం.717/1978, SRO-Nalgonda, ద్వారా సంక్రమించినది. కానీ కంచర్ల పిచ్చిరెడ్డి తండ్రి సత్యనారాయణ రెడ్డి తేదీ:23-04-2008 నాడు మరణించినారు. కావున వారి వారసుల నుండి విక్రయ అగ్రిమెంటు పొందినారు.
షెడ్యూలు ఆస్తి వివరములు: నల్లగొండ మునిసిపల్ పరిధిలోని ఇంటి నం.6-1-464, సర్వే నం.850, విస్తీర్ణం 400.00 చదరపు గజాలు=334.06 చదరపు మీటర్లు శ్రీనివాస నగర్ కాలనీ, రామగిరి నల్లగొండ టౌన్&జిల్లా లోని నివాస గృహం హద్దులు: ఉత్తరం:30.00 వైడ్ రోడ్, దక్షిణం: ప్రకాష్‌రావు గారి ఖాళీ స్థలం తూర్పు: ఖాళీ స్థలం ఆర్.విజిత తండ్రి లింగారెడ్డి, పడమర: ఖాళీ స్థలం కె.లక్ష్మి కుమారి భర్త సీతారామయ్య
కావున ఇట్టి విషయంపై ఎవ్వరికైనను ఎటువంటి అభ్యంతరములు ఉన్న (7) వారం రోజులలో తగిన ఆధారాలతో ఈ క్రింది తెలిపిన అడ్రస్‌లో సంప్రదించగలరు. పైన తెలిపిన గడువులోపు ఎవ్వరైనను ఎటువంటి అభ్యంతరములు తెలుపనిచో ఇట్టి విక్రయం జరుపుకోగలము.

సం/- నాంపల్లి చంద్రశేఖర్
న్యాయవాది & నోటరీ
ఇంటి నం.6-2-439/1, శ్రీనగర్ కాలనీ,
నల్లగొండ-508001, తెలంగాణ,
సెల్: 9440422393
నల్లగొండ
తేది:21-12-2024

మోడల్ స్కూల్‌లో ప్రవేశానికి దరఖాస్తులు

రామగిరి, డిసెంబర్ 21: జిల్లా వ్యాప్తంగా ఉన్న మోడల్ స్కూల్‌లో వచ్చే విద్యాసంవత్సరానికి 6 నుంచి 10వ తరగతుల్లో అడ్మిషన్ల నోటిఫికేషన్ జారీచేసినట్లు డీఈఓ భిక్షపతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 6 నుంచి 28 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఏప్రిల్ 13, 2025న పరీక్ష ఉంటుందని తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కొత్త గ్రామపంచాయతీల ఏర్పాటుకు ప్రతిపాదనలు

త్రిపురారం, డిసెంబర్ 21: మండలంలో నాలుగు కొత్త గ్రామపంచాయతీల ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలను అధికార యంత్రాంగం సిద్ధం చేస్తున్నది. మండలంలో ఇప్పటివరకు 32 గ్రామపంచాయతీలు ఉండగా అదనంగా పెద్దదేవులపల్లి పరిధిలోని నర్లకంటివారిగూడెం, నీలాయగూడెం పరిధిలోని గంటారావుక్యాంపు, మాటూరు పరిధిలోని చౌళ్లతండా, త్రిపురారం పరిధిలోని దుబ్బను పంచాయతీలుగా ఏర్పాటు చేసేందుకు ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు మండల పరిషత్ అధికారులు తెలిపారు. ఈ ప్రతిపాదనను ప్రభుత్వం ఆమోదిస్తే పంచాయతీల సంఖ్య 36కు పెరిగే అవకాశం ఉంది.

ప్రజా సమస్యలపై ఉద్యమించాలి : సీపీఎం

మాట్లాడుతున్న డబ్బికార్ మల్లేశ్

మిర్యాలగూడ, డిసెంబర్ 21: ప్రజా సమస్యలపై ఉద్యమించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేశ్ పిలుపునిచ్చారు. శనివారం మిర్యాలగూడలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలన్నారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కార్యకర్తలు ఉద్యమాలు చేపట్టాలని కోరారు. సమావేశంలో నాయకులు నూకల జగదీశ్చంద్ర, మల్లు గౌతంరెడ్డి, బావండ్ల పాండు, రాగి రెడ్డి మంగారెడ్డి పాల్గొన్నారు.

HOUSE FOR SALE
House for Sale: Plot No.24. 3 ceters and 1BHK (200) Yards Sai vishwanath colony, Miryalaguda Road, Nalgonda, Contact No.8897054969.

నటీనటులు కావలెను
షార్ట్ ఫిలిమ్స్‌లో నటించుటకు నటనపైన ఆసక్తి గల నూతన నటినటులు కావలెను. శ్రీ వేణుగోపాలస్వామి ఆర్ట్స్ ప్రొడక్షన్. గడ్డం ఉపేందర్ డైరెక్టర్. సంప్ర॥9010012948.
NLG-339880

ఉద్యోగ అవకాశం
★ మిర్యాలగూడ పరిసర ప్రాంతంలో రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగంలో పనిచేయుటకు MBA పూర్తి చేసిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర : 9396610312

RENT COMMERCIAL
★Nalgonda Town, More Super Market, Hyd. Rd., Nr. NTR Statue, 2nd Floor, 3800 Sft., Lift, Steps, Parking. 9848432286.
NT-1626

అమిత్ షా రాజీనామా చేయాలని నిరసన

నల్లగొండ రూరల్ : అప్పాజీపేటలో నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజా సంఘాలు, యువజన సంఘాల నాయకులు, గ్రామస్తులు

చిట్యాల, డిసెంబర్ 21 : రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా వ్యాఖ్యలను నిరసిస్తూ, ఆయన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఐక్య కార్యాచరణ ప్రజా సంఘాల వేదిక ఆధ్వర్యంలో శనివారం చిట్యాలలో నిరసన చేపట్టారు. మహనీయుల విగ్రహాల వద్ద నల్ల జెండాలు, పోస్టర్లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అమిత్ షా దేశ ప్రజలందరికీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర కార్యదర్శి గ్యార శేఖర్, వివిధ పార్టీల నాయకులు జిట్ట నగేశ్, పానుగుళ్ల అచ్చాలు, పోకల దేవదాసు, పోకల అశోక్, పొన్నం లక్ష్మయ్య, ఉప్పులపల్లి నరేశ్, ఎల్లేశ్, పంతంగి వెంకన్న, గౌస్, ఇలియాస్, ముబీన్ పాల్గొన్నారు.

మునుగోడు : స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద సీఐటీయూ, రైతుసంఘం, డీవైఎఫ్ఐ,కేవీపీఎస్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పుల ముత్యాలు మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వ హయంలో అణగారణ వర్గాల హక్కులపై దాడులు నిరంతరం జరుగుతూనే ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు యాసరాణి శ్రీను, చిక్కుల నరసింహ, వేముల లింగస్వామి, వంటపాక అయోధ్య, వెంకట్రావ్, ఎర్ర మహేందర్, అండాలు, ధనమ్మ, ఇందిరమ్మ, గంగుల దమంతి, అలివేలు, మల్లమ్మ పాల్గొన్నారు.

అప్పాజిపేటలో..

నల్లగొండ రూరల్ : బీఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను వెంటనే మంత్రి పదవినుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ శనివారం మండలంలోని అప్పాజీపేట గ్రామం లో ప్రజా సంఘాలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ పోలె సత్యనారాయణ, నాయకులు సత్తయ్య, మహేందర్, వెంకన్న, శ్రీశైలం, గోపాల్, నరసింహ, ఆంజనేయులు, రాజేశ్, సైదులు, రామచంద్రయ్య, వెంకన్న పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

- మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

మృతుల కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే

చందంపేట(దేవరకొండ), డిసెంబర్ 21 : దేవరకొండ శివారులోని పెద్ద దర్గా ఉర్సు సందర్భంగా చిరు వ్యాపారులు పెట్టుకున్న వారిపై శనివారం తెల్లవారుజామున డీసీఎం దూసుకెళ్లడంతో ముగ్గురు మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ఘటనా స్థలాన్ని సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో వారి మృతదేహాలను సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, ఒక్కో కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట నాయకులు బొడ్డు గోపాల్, రమావత్ తులసీరాం, సయ్యద్, మైబెల్లి, అప్రోజ్, బాబా, రియాజ్ ఉన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- డీఎంహెచ్‌ఓ శ్రీనివాస్

చిన్నారికి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డీఎంహెచ్‌ఓ శ్రీనివాస్

నీలగిరి, డిసెంబర్ 21 : ప్రభుత్వం, వివిధ రకాల స్వచ్ఛంద సంస్థలు నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ కోరారు. శనివారం జిల్లా జనరల్ ఆస్పత్రిలో డీఈఐసీ, కిమ్స్ ఆస్పత్రి సహకారంతో చిన్నారులకు ఉచిత గుండె పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న తనం నుంచే గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారికి ఆర్‌బీఎస్‌కే పథకంలో ఉచితంగా గుండె పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. క్యాంపులో మొత్త 165 మంది చిన్నారులకు పరీక్షలు నిర్వహించి అందులో 43 మందికి ఆపరేషన్లు అవసరమని, మరో 20 మంది చిన్నారులకు అత్యవసరంగా ఆపరేషన్లు చేయాల్సి ఉందని గుర్తించామన్నారు. కార్యక్రమంలో గుండె వైద్యనిపుణుడు సుదీప్‌వర్మ, ఆర్‌బీఎస్‌కే సిబ్బంది పాల్గొన్నారు,

నేడు ఉమ్మడి జిల్లా స్థాయి చెస్ టోర్నమెంట్

చెస్ పోటీల ఏర్పాట్లు పరిశీలిస్తున్న నిర్వాహకులు

మిర్యాలగూడ, డిసెంబర్ 21: డైమండ్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 22న మిర్యాలగూడలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి చెస్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు అంతర్జాతీయ చెస్ క్రీడాకారిణి మాశెట్టి దివ్యశ్రీ, నిర్వాహకులు మాశెట్టి గీత, శ్రీనివాస్ తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ పట్టణంలోని ఐఎంఏ భవనంలో నిర్వహించే అండర్-19 ఉమ్మడి జిల్లాస్థాయి పోటీలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు ఉమ్మడి జిల్లా నుంచి 80 మంది క్రీడాకారులు పేర్లు నమోదు చేసుకున్నారని, క్రీడాకారులకు, వారి వెంట వచ్చే వారికి ఉచిత భోజన వసతి కల్పించనున్నట్లు తెలిపారు.

కొడుకులు పోషించడం లేదంటూ ఆర్డీఓకు తల్లి ఫిర్యాదు


ఆర్డీఓకు వినతిపత్రం అందిస్తున్న వృద్ధురాలు

చందంపేట(దేవరకొండ), డిసెంబర్ 21 : వృద్ధాప్యంలో ఉన్న తనను కొడుకులు పోషించడం లేదని పేర్కొంటూ వృద్ధురాలు శనివారం ఎన్‌హెచ్‌ఆర్‌సీ సంఘం ఆధ్వర్యంలో దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డికి ఫిర్యాదు చేసింది. ఆమె తెలిపిన వివరాల ప్రకారం.. పీఏపల్లి మండలంలోని వద్దిపట్ల గ్రామానికి చెందిన పగిళ్ల లక్ష్మమ్మకు ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. భర్త చనిపోవడంతో ఒంటరిగా ఉంటున్న లక్ష్మమ్మ బాగోగులను కుమారుడు పట్టించుకోవడం లేదు. దాంతో బుక్కెడు బువ్వకోసం ఆమె ఇబ్బందులు పడుతున్నది. లక్ష్మమ్మ భర్త పేరిట ఉన్న ఏడు ఎకరాల భూమిని కుమారుడు తన పేరిట పట్టా చేయించుకున్నాడు. అయినా తల్లిని పట్టించుకోవడం లేదు. దాంతో వృద్ధురాలు ఎన్‌హెచ్‌ఆర్‌సీని ఆశ్రయించింది. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌బీ.రాథోడ్, ప్రధానకార్యదర్శి సయ్యద్ గౌస్ సాయంతో వృద్ధురాలి శనివారం ఆర్డీఓకు వినతిపత్రం అందించింది. తన భర్త పేర ఉన్న ఏడు ఎకరాల భూమిని తనతో పాటు కూతుర్లు, కొడుకు సమానంగా పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరింది. స్పందించిన ఆర్డీఓ లక్ష్మమ్మ కుమారుడిని పిలిపించి మాట్లాడి వృద్ధురాలికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర లీగల్ సెల్ సభ్యుడు జన్నిద్దయ్య, మండల అధ్యక్షుడు ముత్తిని అంజన్, సభ్యులు అంకూరి రాజేశ్, అల్తాఫ్, శ్రీను, ఆనంద్, మాధవ్, మహేందర్, అరుణ ఉన్నారు.

కొనసాగిన ధర్మ సమాజ్ పార్టీ దీక్ష

దీక్షలో పాల్గొన్న ధర్మసమాజ్ పార్టీ నాయకులు

రామగిరి, డిసెంబర్ 21: నల్లగొండలోని గడియారం సెంటర్‌లో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష శనివారం రెండో రోజు కొనసాగాయి. దీక్షలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తలారి రాంబాబు, జిల్లా అధ్యక్షుడు పొట్టిపాక శ్రీను, నాయకులు పాల్గొన్నారు. ఆదివారం దీక్షకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు విశారాదన్ మహారాజ్ హాజరవుతున్నట్లు నాయకులు తెలిపారు.

నేడు మిర్యాలగూడలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

మిర్యాలగూడ, డిసెంబర్ 21: పట్టణంలోని ఎఫ్‌సీఐ సబ్‌స్టేషన్ నుంచి వచ్చే 11 కేవీ హనుమాన్‌పేట ఫీడర్ పరిధిలో రోడ్డు వైండింగ్ పనులు జరుగుతున్నందున ఆదివారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ ఎన్.రవీందర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని బజాజ్ ఎలక్ట్రానిక్స్, కాకతీయ స్కూల్ వీధి, వర్షిత ఆసుపత్రి వీధి, సినాప్స్ కళాశాల వీధి, మధు ఆస్పత్రి వీధి నుంచి జనతా బుక్ స్టాల్ వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

బీటెక్ విద్యార్థికి ఆర్థిక సాయం

నవీన్‌కు ఆర్థిక సాయం అందిస్తున్న దాత మధుసూదన్

మాడ్గులపల్లి, డిసెంబర్ 21: మండలంలోని చిరుమర్తి గ్రామానికి చెందిన బీటెక్ విద్యార్థి నక్క నవీన్ పేదరికం కారణంగా ఇబ్బందులు పడుతుండగా స్థానిక శివాలయ కమిటీ చైర్మన్ గజ్జి మధుసూదన్, అమృత వల్లి దంపతులు శనివారం రూ.10వేల ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా మధుసూదన్ మాట్లాడుతూ నవీన్ బీటెక్ చదువు నిమిత్తం సంవత్సరానికి రూ.10వేల చొప్పున నాలుగు సంవత్సరాలుగా అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సోమేశ్వర ధార్మిక పరిషత్ ప్రధాన కార్యదర్శి కూరెళ్ల వెంకటాచారి, వల్లోజు ప్రసాద్, గొట్టిపర్తి లచ్చయ్య, అవిరెండ్ల వెంకన్న పాల్గొన్నారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

కొండమల్లేపల్లి, డిసెంబర్ 21 : మండలంలోని దొనియాల గ్రామ సమీపంలో ఉన్న ఇంట్లో వ్యక్తి ఫ్యానుకు ఉరేసుకొని అత్మహత్యకు పాల్పడిన ఘటన శనివారం రాత్రి వెలుగులోకి వచ్చింది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లా కందుకూరు మండం పల్కూరు గ్రామానికి చెందిన తన్నీరు ప్రసాద్ (40) నెల రోజుల క్రితం కొండమల్లేపల్లి పట్టణానికి వచ్చి భవన నిర్మాణ కార్మికుడిగా పని చేస్తూ ఇల్లు అద్దెకు తీసుకొని ఉంటున్నాడు. ప్రసాద్ నిత్యం తన కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడేవాడు. మూడు రోజులుగా ఫోన్ చేసినా ప్రసాద్ ఎత్తక పోవడంతో అతడి సోదరుడు గోపి శనివారం రాత్రి ప్రసాద్ అద్దెకుండే ఇంటికి వెళ్లి చూడగా ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొని కనిపించాడు. వెంటనే అతను పోలీసులకు సమాచారం అందించాడు. ఎస్ఐ రామ్మూర్తి ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతుడి ఫోన్‌లో ఉన్న నంబర్ ఆధారంగా కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గ్రామపంచాయతీ వాహనంలో దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడికి భార్య, ముగ్గురు కూమార్తెలు ఉన్నారు.

బస్సు జాత పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆశ వర్కర్లు

కట్టంగూర్, డిసెంబర్ 21 : పనికి తగిన వేతనం రూ.18వేలుగా నిర్ణయించాలని కోరుతూ ఆశ వర్కర్లు ఈ నెల 25న నల్లగొండలో జరిగే బస్సు జాత పోస్టర్‌ను శనివారం కట్టంగూర్‌లో ఆశ వర్కర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా నాయకురాలు చెరుకు జానకి మాట్లాడుతూ బడ్జెట్ సమావేశాల్లో ఆశల వేతన సవరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధనకు నిర్వహించే బస్సు జాతల